## మధుబాబు



# టు ఇన్ వన్

# మధుబాబు

# టు ఇన్ ఒన్

Ph : 2438659

సత్యవాణి పబ్లికేషన్స్

మాచవరం, విజయవాడ - 520 004

**TWO IN ONE**

(Direct Novel)

By

**Madhu Baabu**

Published by :

**SATYAVANI PUBLICATIONS**

Machavaram, Vijayawada - 520 004

Phone : 0866 - 2438659

Edition :

**2012**

Price :

**Rs. 70-00**

Cover Design :

**Durgarao**

Printers :

**SRI CHAITANYA OFFSET PRINTERS**

Vijayawada - 2

Ph : 2438659

సత్యవాణీ పబ్లికేషన్స్

మాచవరం, విజయవాడ - 520 004

# మా వద్ద లభించు మధుబాబు నవలలు

1. హెచ్చరిక
2. టు ఇన్ ఒన్
3. నందిని
4. పులి మడుగు
5. వెన్నెల మడుగు
6. క్రైం కార్నర్
7. డెత్ వారెంట్
8. ఆర్తి
9. స్పందన
10. రెడ్ సిల్వర్
11. రుద్రభూమి

# టు ఇన్ ఒన్

పింక్ సిటీ ఎక్స్‌ప్రెస్ ఉదయపూర్ స్టేషన్ లోని ఒకటవ నంబర్ ప్లాట్‌ఫారానికి వచ్చి చేరేసరికి రాత్రి పదకొండు గంటలు దాటింది సమయం. అంతవరకూ వున్న కొద్దిపాటి ప్రశాంతత అదృశ్యం అయి ప్లాట్‌ఫారం మీద వెంటనే మొదలయింది విపరీతమయిన సందడి.

పాన్‌పరాగ్ పలుకులని నోట్లో వేసుకుని పటుకు పటుకు మని నములుతూ ఆ ప్లాట్‌ఫారం ఎంట్రన్స్‌లో వున్న ఒక సిమ్మెంట్ బెంచ్‌మీద కూర్చుని వున్నాడు యూసఫ్ ఆలీఖాన్. గమ్యం చేరిన ఉత్సాహంతో గబగబా అడుగులు వేస్తూ ఎంట్రన్స్ వేపు వస్తున్న ప్రయాణీకులను ఓరకంట గమనిస్తూ లేచి ముందుకు కదిలాడు.

అల్లంత దూరాన ప్లాట్‌ఫారానికి ఆధారంగా వున్న కాంక్రీట్ స్థంభాల వెనకనుండి యివతలికి వచ్చారు కరోడాలవంటి యూసఫ్ ఆలీ అనుచరులు. ట్రెయిన్ ఆగుతుండగానే పోర్టర్లకంటే వేగంగా ముందుకు పోయి కంపార్ట్‌మెంట్లను సమీపించారు.

తన వృత్తిలో ఆ రోజే కొత్తగా టెన్షన్ ఫీలవుతున్నాడు యూసఫ్ ఆలీ. మనసును ఆసహనానికి గురిచేస్తున్న ఆలోచనలను అదుపులో వుంచుకోటానికి ప్రయత్నిస్తూ అడుగులు ముందుకు వేస్తున్నాడు.

పింక్ సిటీ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ నుంచి వస్తున్నాడట అల్లర్లూ, అలజడులు సృష్టించే అసాంఘిక శక్తుల ఆట కట్టించటంలో ఆరితేరిన సెక్యూరిటీ ఆఫీసర్ ఒకతను. పకడ్బందీగా రూపొందించబడిన ఎటువంటి పథకాలనయినా ఇట్టే పసిగట్టి పటాపంచలు చేయగల అసాధారణమయిన నేర్పు అతనికి వుందట.

అంతటి సమర్ధుడయిన సెక్యూరిటీ ఆఫీసర్.....ఉదయపూర్‌లో అడుగుపెట్టకుండా చేసే బాధ్యత క్రిందటిరోజే అప్పగించబడింది యూసఫ్ ఆలీకి. అందుకుగాను ఎదురుచూడనంత పారితోషికం కూడా అతనికి ఆల్‌రెడీ అందచేయబడింది.

చేయబోతున్న పని ఎంత కష్టమయినదయినా.... ఒప్పుకున్న తరువాత ఒళ్ళు దాచుకోవటం చేతకాదు యూసఫ్ ఆలీకి. మొదలుపెట్టిన పనిని ముగించకుండా.... అర్థాంతరంగా వదిలివేయటం అలవాటులేదు అతనికి.

ఆ చేత్తో పేమెంట్ అందుకుంటూనే... ఈ చేత్తో చకచకా చేసేశాడు అవసరమయిన అరేంజ్‌మెంట్స్. ఢిల్లీ నుండి దిగుమతి అవుతున్న సెక్యూరిటీ ఆఫీసర్ ఉదయపూర్ చేరకముందే వుసురు తీసేందుకు వేశాడు ఒక పథకాన్ని.

యూసఫ్ ఆలీ ఆజ్ఞాపిస్తే తడుముకోకుండా తన తల నరుక్కోటానికయినా వెనకాడని.... కసాయి హంతకుడు ఖలీల్‌పాషా ఆరోజు ఉదయమే పిలిపించబడ్డాడు. వేసిన పథకం ప్రకారం.... అదను చూసుకుని సెక్యూరిటీ ఆఫీసర్‌ని వధించటానికి చిత్తార్‌గడ్ జంక్షన్‌కి అర్జంటుగా పంపించబడ్డాడు.

పింక్ సిటీ ఎక్స్‌ప్రెస్ రాత్రి ఎనిమిది గంటల సమయంలో ఆ జంక్షన్‌లో ఆగుతుంది. అక్కడనుండి మరో మూడుగంటలు నాన్‌స్టాప్‌గా ప్రయాణించి ఉదయపూర్ స్టేషన్‌కి చేరుకుంటుంది.

పోర్టర్‌గానో, ప్లాట్‌ఫారం బెగ్గర్‌గానో.... వేషం వేసుకుని చిత్తార్‌గఢ్ జంక్షన్‌లో ట్రైన్ ఎక్కాలి ఖలీల్ పాషా. ట్రైన్ ఉదయపూర్ చేరేలోగా సెక్యూరిటీ ఆఫీసర్‌ని సింపుల్‌గా హతమార్చి, చేతులు దులుపుకుని రావాలి.

అదే....యూసఫ్ ఆలీ పథకం!

ఒకవేళ ఫెయిల్ అయితే?

అదృష్టం కల్సిరాకనో, ఖలీల్‌పాషా ఓవర్ కాన్ఫిడెన్స్‌తో కూడిన అజాగ్రత్తవల్లనో తన పథకం ఫెయిల్ అవటం అంటూ జరిగితే... ఆ తరువాత అమలుపరచవలసిన  మరో పథకాన్ని కూడా అప్పటికే రెడీచేసి వుంచాడు యూసఫ్ ఆలీ. అవసరం అన్పించిన అన్ని జాగ్రత్తలూ స్వయంగా తీసుకున్నాడు.

ఒకరితో ఒకరు సంబంధం లేనట్టు ఒకటవ నంబర్ ప్లాట్‌ఫారాన్ని వదలకుండా వుండేలా నియమించబడ్డారు అతని అనుచరులు కొంతమంది. అదృష్టం కల్సిరాక ఆ సెక్యూరిటీ ఆఫీసర్ వాళ్ళ కళ్ళల్లో కారంకొట్టి ప్రాణాలతో అవతలికి వెళ్ళగలిగితే....అతన్ని హతమార్చేందుకు సిద్దంగా ఆటో డ్రయివర్స్‌గా అవతారాలు ఎత్తి, స్టేషన్ బయట కాచుకునివున్నారు మరికొంతమంది.

అతను ఎంత మొనగాడయితే మాత్రం...అంతమందిని దాటుకుని ప్రాణాలతో బయటకి ఎలా వెళ్ళగలడు? అందరి కళ్ళల్లో కారంకొట్టి ఎలా మాయం అవుతాడు?

తిరుగులేని తన పథకాలను గురించి తీరుబడిగా మననం చేసుకుంటూ.... రద్దీగా వున్న ప్రయాణీకుల మధ్యగా పోయి ఒక ఫస్ట్‌క్లాస్ కంపార్టుమెంట్‌ను సమీపించాడు యూసఫ్ ఆలీ. ఇద్దరు అనుచరులతో పాటు లోపలికెళ్ళి...ఎంట్రన్స్‌కి దగ్గరగా వున్న 'కూపే'లోకి తొంగిచూసి అదిరిపడ్డాడు.

యూసఫ్ ఆలీ అనుమానించినట్టే అయింది. అతని మొదటి పథకం దారుణంగా ఫెయిలయింది.

కసాయి హంతకుడిగా పేరుపొందిన ఖలీల్‌పాషా స్పృహలేని స్థితిలో మూటగట్టిపడేసినట్టు సీటుక్రింద పడుకోబెట్టబడి వున్నాడు. అతనికి ఆ గతి పట్టించిన సెక్యూరిటీ ఆఫీసర్ అప్పటికే కంపార్ట్‌మెంట్‌లోంచి అదృశ్యమయిపోయాడు.

తన పథకం ప్లాప్ అయిందన్న విషయాన్ని గ్రహిస్తూనే అవమానంతో రగులుకుపోవటం ప్రారంభించింది యూసఫ్ ఆలీ మనసు. ఆందోళనగా పరుగులుదీయసాగాయి అతని ఆలోచనలు.

మనుషుల ప్రాణాలను మంచినీళ్ళప్రాయంగా తీయగల కసాయి హంతకుడు ఖలీల్‌పాషా. అంతటివాడ్ని మట్టికరిపించి, మన్నుతిన్న పాములా కదలకుండా చేసిన సెక్యూరిటీ ఆఫీసర్ సామాన్యుడు కాడన్నది నిజమేనని నిస్సందేహంగా అర్ధమైందతనికి. అటువంటి ప్రమాదకరమయిన వ్యక్తిని ఉదయపూర్‌లో తిరగనిస్తే తన ఉనికికే ముప్పువాటిల్లక తప్పదన్న సంగతి కూడా అరటిపండు వలిచి చేతిలో పెట్టినంత క్లియర్‌గా తెలిసిపోయింది.

వెంటనే మస్తిష్కానికి పదునుపెట్టి ఆలోచించాడు యూసఫ్ ఆలీ. అమితవేగంతో ఆలోచిస్తూ అప్పటికప్పుడే రూపకల్పన చేశాడు మరో కొత్త పథకానికి.

వదలకూడదు అతడ్ని. ఎట్టి పరిస్థితుల్లోనూ అతన్ని స్టేషన్ బయటకి పోనీయకూడదని మనసులో గట్టిగా నిర్ణయించుకున్నాడు యూసఫ్ ఆలీ. అరిచేత్తో అదేపనిగా నుదురు రుద్దుకుంటూ ఇరవైనాలుగు గంటల క్రిందట తనకు తెలియచేయబడిన ఆ సెక్యూరిటీ ఆఫీసర్‌కి సంబంధించిన వివరాలను గబగబా గుర్తుచేసుకోవటం ప్రారంభించాడు.

ఎర్రగా, ఎత్తుగా వుండే ఆజానుబాహుడట అతను. బెంగాల్ టైగర్‌ని కూడా బెంబేలెత్తించేలా వుంటుందట అతని నడక. మెరుపుతో పోటీ పడుతుందట అతని కదలిక...బ్లాక్ ఫాంటూ, లైట్ బ్లూ కలర్ షర్టు ధరించాడట. ఎరుపు చారలున్న ఎయిర్‌బేగ్ ను వెంట తెచ్చుకుంటున్నాడట.

పింక్ సిటీ ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ నుండి బయలుదేరిన తరువాత తన కందిన సమాచారాన్నీ, ఆ సెక్యూరిటీ ఆఫీసర్ వివరాలనూ గుర్తుచేసుకుని హడావుడిగా తన అనుచరులకు వినిపించాడు యూసఫ్ ఆలీ.

“వెళ్ళండి...వెంటనే వెళ్ళి వెదకండి. అతను ఇంకా స్టేషన్‌లోనే వుండి వుంటాడు. ఒక్కటి కూడా వదలకుండా అన్ని ప్లాట్‌ఫారాలు గాలించండి. కంటపడగానే ఖతం చేసిపారేయండి...” అని గొంతు చించుకుని అరుస్తూ ఆదేశించాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1305](http://kinige.com/kbook.php?id=1305)**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**[http://kinige.com/kbrowse.php?via=author&id=20](http://kinige.com/kbrowse.php?via=author&id=20)**